వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 27 జూన్ 2023

ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయం: ఎం.పి.

ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

పులివెందుల, జూన్ 26, ప్రభాతవార్త :

ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని సీఎం క్యాంపు కార్యాలయంలో సోమవారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను సావధానంగా విన్న ఎంపీ సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. తమ సమస్యలను విన్నవించుకునేందుకు అక్కడికి వచ్చిన ప్రజలు ఎంపీని ఆత్మీయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ జగనన్న ఆధ్వర్యంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా అన్నివర్గాల అభ్యున్నతికి సమ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంల్లో ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్‌యార్డులో జాక్‌పాట్ విదానం పూర్తిగా రద్దు

జాయింట్ డైరెక్టర్ రామాంజనేయులు

సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ డైరెక్టర్

మదనపల్లె, జూన్ 26 ప్రభాతవార్త :

టమోటా మార్కెట్‌యార్డులో జాక్‌పాట్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసినట్లు మార్కెటింగ్‌శాఖ జాయింట్ డైరెక్టర్ రామాంజనేయులు తెలిపారు. సోమవారం మార్కెట్‌యార్డులో డైరెక్టర్ తట్టిశ్రీనివా సులురెడ్డి, వైస్‌ఛైర్మెన్ వెంకటరమణలతో కలసి టమోటా మండీ వ్యాపారస్తులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులు జాక్‌పాట్ విధానాన్ని రద్దు చేయకపోతే లైసెన్స్‌లు రద్దు చేస్తామన్నారు. రైతు లాభాదాయ కంగా ఉండేందుకే జాక్‌పాట్ విధానాన్ని రద్దు చేశామన్నారు. అదే విధంగా కమీషన్ విధానం కూడా పూర్తిగా నివారించాలన్నారు. మదనపల్లె మార్కెట్‌యార్డుతో పాటు వాల్మీకిపురం, కలికిరి, మొలకల చెరువు, గుర్రంకొండ, పుంగనూరు, పలమ నేరు, వి.కోట మార్కెట్‌యార్డుల్లో కూడా జాక్‌పాట్ విధానాన్ని రద్దు చేస్తున్నామన్నారు. రైతుల నుంచి ఫిర్యాదులు వచ్చినా వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ధరలు పెరుగుతుండ డం వల్ల రైతులు లాభదాయకంగా ఉండాలన్నారు. మార్కె ట్‌యార్డులో వసతుల కల్పనకు కూడా చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అభిలాష్, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లోనూ... 'రీసర్వే'కు శ్రీకారం

రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు కింద రాజంపేటతో పాటు మరో 4 మున్సిపాల్టీలు ఎంపిక

పన్నుల వసూళ్లలో రాష్ట్రంలోనే రాజంపేట 4వ స్థానం - అందుకే రాజంపేట మున్సిపాల్టీ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక

రాజంపేట మున్సిపాలిటిలో సర్వే చేసేందుకు డ్రోన్ ఎగురవేస్తున్న చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డి

రాజంపేట మున్సిపాలిటిలోని నివాసాల ఏరియల్ వ్యూ

రాజంపేట అర్బన్, జూన్ 26 ప్రభాతవార్త:

గ్రామాల్లో దాదాపు పూర్తి కావచ్చిన జగనన్న శాశ్వత భూహక్కు పథకం ఇక పట్టణాలకు చేరనుంది. ప్రతి భూ యజమానికి ఒక శాశ్వత నంబరును కేటాయించినట్లుగానే పట్టణాల్లో కూడా డోర్ నంబరు తరహాలోనే ప్రతి ఇంటి యజమానికి ఓ నంబరును కేటాయించడంతో పాటు పక్కా సర్వే చేసి శాశ్వత ప్రాతిపదికన ఎలాంటి వివాదాలు లేకుండా యజమానులకు భూహక్కు ఉండేలా పట్టణ ప్రాంతాల్లోను రీసర్వేకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్టు కింద రాజంపేట మున్సిపాలిటి ఎంపికైంది. రాజంపేట మున్సిపాలిటీ పన్నులు వసూళ్లలో రాష్ట్రంలోనే గత ఆర్థిక సంవత్సరం 4వ స్థానంలో నిలిచింది. తాజాగా కూడా ఈనెల 26 వరకు రాజంపేట మున్సిపాలిటికి నిర్దేశించిన లక్ష్యం కంటే 70 శాతం వసూలు చేయగా గత యేడాదితో పోల్చితే 14.90 శాతం అధికంగా వసూలు చేసి రికార్డు సృష్టించింది. అందుకే పైలట్ ప్రాజెక్టు కింద రాజంపేట మున్సిపాలిటి ఎంపికైనట్లు తెలుస్తోంది. రాజంపేటతో పాటు జిల్లాలో యర్రగుంట్ల, కర్నూలు జిల్లాలోని డోన్‌తో పాటు రేపల్లె, తాడేపల్లి మున్సిపాలిటీలు పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికయ్యాయి. ఈ మున్సిపాలిటీల్లో జులై ఆఖరు లోగా రీసర్వే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. వీటితో పాటు మరో 13 మున్సిపాలిటీల్లో కూడా పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది. ఈ మున్సిపాలిటీల్లో ఉమ్మడి కడప జిల్లాలోని మైదుకూరు, బద్వేలు, కమలాపురం మున్సిపాలిటీలు కూడా ఉన్నాయి. ఈ మున్సిపాలిటీల్లో ఆగస్టు నెలాఖరులోగా రీసర్వే పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ మేరకు టౌను ప్లానింగ్ విభాగం డ్రోన్ సర్వే కూడా ఇప్పటికే చేపట్టింది. డ్రోన్ సర్వే పూర్తయిన మున్సిపాలిటీల్లో ఇంటింటి సర్వే ప్రారంభమైంది. ప్రతి ఇంటి డాక్యుమెంట్ ఆధారంగా కొలతలు పరిశీలిస్తారు. పక్కా నివేదికను సిద్ధం చేస్తారు. ప్రతి సర్వేనంబరులోను ఉన్న విస్తీర్ణం మేరకు పక్కాగా సమాచారం ఉండాలి. ఇంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ ప్రకారం సర్వే జరుగుతోంది. దీనివల్ల ఎక్కడ ఆక్రమణలు జరిగినా తెలిసిపోతోంది. ఇంటి స్థలం కంటే ఎక్కడ రోడ్డుపైకి వచ్చి నిర్మాణాలు చేపట్టినా వెంటనే స్పష్టమవుతోంది. ఎందుకంటే ఆయా సర్వేనంబర్లలో ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు, డ్రైనేజిల్లో కూడా పక్కాగా కొలుస్తారు. టిడిఎస్ ఆధారంగా సర్వే జరగనుండడం వల్ల కచ్చితనంగా భూసర్వే ఉండే అవకాశం ఉంది. భవిష్యత్తులో ప్రతి ఇంటిసర్వే పూర్తయిన తర్వాత యజమానికి డిజిటల్ కాఫీ సిద్ధం చేసి ఇస్తారని, రీసర్వే చేస్తున్న ఉద్యోగులు వాలంటీర్లకు చెబుతున్నట్లు తెలుస్తోంది. రీసర్వేలో తప్పకుండా ప్రజలు భాగస్వామ్యం కావాల్సిన పరిస్థితి అనివార్యం కానుంది. సర్వేకంటే ముందే ఆయా ఇంటి డాక్యుమెంట్లను సచివాలయాల పరిధిలో సేకరిస్తున్నారు. రాజంపేట మున్సిపాలిటిలో ఇప్పటికే 350 మంది యజమానులు తమ ఇళ్లకు సంబంధించిన డాక్యుమెంట్లను టౌనుప్లానింగ్ విభాగానికి అందజేశారు. భవిష్యత్తులో రీసర్వేలో నమోదు కాని ఇళ్లను పెండింగ్‌లో పెట్టి రిజిస్ట్రేషన్ లావాదేవీలు కూడా లేకుండా చేసే అవకాశాలు లేకపోలేదని సర్వేవర్గాలు చెబుతున్నాయి. ఖాళీ స్థలాలను కూడా సర్వే చేయనున్నారు. అంటే ఒక మున్సిపాలిటి పరిధిలో ఎన్ని సర్వేనంబర్లు ఉన్నాయి. ఎంత విస్తీర్ణం ఉంది. వాటిల్లో ఏమేమి ఉన్నాయి అనే విషయం పక్కాగా లెక్కలు తేలనున్నాయి. అంటే ఒక సర్వేనంబరు కచ్చితత్వం లేనట్లయితే ఎక్కడో ఆక్రమణలో లేక అనధికారిక కట్టడాలో ఉన్నాయన్నది స్పష్టం కానుంది. ఏది ఏమైనా సర్వేనంబరులో ఉన్న విస్తీర్ణానికి పక్కాగా 'లెక్క' తేలాల్సిందే. అయితే సర్వే ఉద్యోగులు ఏ మేరకు ఈ సర్వే లెక్క తేలేలా చేస్తారో వేచి చూడాల్సిందే.

ఇంటి సహరిద్దులు చెక్ చేస్తున్న సర్వే ఉద్యోగులు

టౌను ప్లానింగ్ సర్వే...

రాజంపేటలో ఇటీవలే టౌను ప్లానింగ్ విభాగం సమగ్ర సర్వేను నిర్వహించింది. ఈ సర్వే ప్రకారం రాజంపేట మున్సిపాలిటిలో 12762 హౌస్ హోల్డ్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అంటే కమర్షియల్ కట్టడాలతో కలిపి ఈ సంఖ్యగా తేల్చారు.

ప్రజల సుఖ సంతోషాలే ధ్యేయంగా జగనన్న పాలన

గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

ప్రజలు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆకాంక్షించారు.

రాయచోటి టౌన్, జూన్ 26 ప్రభాతవార్త :

ప్రజల సుఖ సంతోషాలే ధ్యేయంగా జగనన్న పాలన సాగుతోందని రాయచోటి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటి మున్సిపాలిటీ 21 వ సచివాలయం, 28,29 వార్డులలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. భట్టువీది, పెద్ద మదరసా వీధి, కంసల వీధి,ట్రంక్ రోడ్డులలోగడప గడపకు శ్రీకాంత్ రెడ్డి వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న పథకాలును వివరిస్తూ, ప్రజా సమస్యలపై ఆరా తీశారు. భట్టువీధి, ట్రంక్ రోడ్ వీధులలోని ప్రజలు, దుకాణదారులు, చిరు వ్యాపారులతో శ్రీకాంత్ రెడ్డి మమేకమయ్యారు. వారి సమస్యలపై ఆరా తీశారు. రాయచోటిని జిల్లా కేంద్రం చేయడం వల్ల పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతోందని, జిల్లా కేంద్రం సాధనలో మీ కృషి అభినందనీయ మంటూ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిని అభినందించారు. టైలరింగ్ షాపులున్న దర్జీలకు సీఎం జగన్ తోడుగా నిలిచారని భట్టువీధిలోని టైలర్లు ఎంఎల్ఏ ఎదుట హర్షం వ్యక్తం చేశారు. ఏడాదికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నారని, జగనన్న మేలు మరువలేమంటూ టైలర్లు తెలిపారు. ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గడప గడప కు మన ప్రభుత్వంలో వీధులలో పర్యటిస్తున్నప్పుడు మీకు ఏయే పథకాలు అందుతున్నాయి. జగనన్న ఇస్తున్న పథకాలు బాగున్నాయా అని అడగ్గా సీఎం జగనన్న అందిస్తున్న పథకాలన్నీ చాలా బాగున్నాయని, అర్హత ఉంటే పథకాలే ఏ ఒక్కరి సిపారసు లేకుండానే తమ ఇళ్లకే నేరుగా అందుతున్నాయని, జగనన్న ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నామని ఆయా ప్రాంతాల ప్రజలు ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి ఎదుట ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, స్థానిక కౌన్సిలర్ జబీన్, అన్నా సలీం,సాదక్ అలీ, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, కొలిమి ఛాన్ బాష, ఆసీఫ్ అలీఖాన్, గౌస్ ఖాన్, షబ్బీర్, మురికినాటి వెంకట రామిరెడ్డి, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్,బిసి సెల్ విజయ భాస్కర్, పల్లా రమేష్, అన్నయ్య, రియాజ్, జానం రవీంద్ర యాదవ్, కో ఆప్షన్ సభ్యులు అయ్యవారు రెడ్డి,హజరత్ ఖాదర్ వలీ,మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీ ఖాన్, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, సెల్ పాయింట్ అధినేత మస్తాన్, సెల్ సుప్రీం పైప్స్ ఫజలుల్ రెహమాన్, కొత్తపల్లె ఇంతి యాజ్, ముదిరాజ్ యువసేన జిల్లా అధ్యక్షుడు విక్కీ దేవేంద్ర, మొగల్ నాదర్, మూసా ,నేలపాటి వెంకటేష్ పాల్గొన్నారు.

మైనారిటీల అభ్యున్నతే ధ్యేయం

ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల

రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను సత్కరిస్తున్న రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్

పీలేరు, జూన్ 26 ప్రభాతవార్త:

మైనారిటీల అభ్యున్నతి ధ్యేయమని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. గుర్రంకొండ మండలం సరిమడుగు పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న వారిని రాష్ట్ర ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ సాలువలతో సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట లోకసభ నియోజకవర్గం, పీలేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మైనారిటీల అభ్యున్నతికి సంక్షేమానికి అంకిత భావంతో చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీలకు పరిపాలనలో సముచిత ప్రాధాన్యతను, గౌరవాన్ని కల్పించింది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి మైనారిటీలు తమ పార్టీకి అండదండగానే ఉన్నారని రానున్న ఎన్నికల్లోను సంపూర్ణ మద్దతుతో అఖండ విజయాన్ని చేకూర్చనున్నట్లు తెలిపారు. మైనారిటీల సామాజిక అభివద్ధి నేపథ్యంలో తమ ప్రభుత్వం ప్రత్యేక సబ్‌ప్లాన్‌ను తీసుకువచ్చేందుకు యోచిస్తోందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అహ్మద్ ఖాన్, ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, వాల్మీకిపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ రవినాయక్, పీలేరు సర్పంచి డాక్టర్ హబీబ్‌బాషా, నాయకులు ముక్తియార్ అలీఖాన్, చంద్రశేఖర్, ఆబిద్, సమీ, అలీ అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

లా నేస్తంతో యువలాయర్లకు ఆర్థిక చేయూత

కలెక్టర్ విజయ్ రామరాజు

కడప, జూన్ 26, ప్రభాతవార్త :

కొత్తగా న్యాయవాద వృత్తిని చేపట్టిన యువ లాయర్లకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "వైఎస్ఆర్ లా నేస్తం" పథకం ఎంతో ఆర్థిక చేయుతను అందివ్వడంతో పాటు.. న్యాయవాద వృత్తిలో నిలదొక్కుకునేందుకు ఎంతో ఉపయోగపడుతోందని కలెక్టర్ విజయ్ రామరాజు పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. 2023-24 సంవత్సరానికి సంబంధించి మొదటి విడతగా 5 నెలల (ఫిబ్రవరి-జూన్ వరకు) 'లా నేస్తం' నిధులను బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు జేసీ గణేష్ కుమార్‌లు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. లా డిగ్రీ తీసుకున్న తర్వాత తొలి మూడేళ్లు న్యాయవాదిగా స్థిరపడేందుకు 'లా నేస్తం' కింద ఇచ్చే స్టైపండ్ లాయర్లకు ఎంతో ఆర్థిక భరోసాను ఇస్తుందన్నారు. జూనియర్ లాయర్లకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ గొప్ప పథకాన్ని న్యాయవాద వృత్తిలోకి ప్రవేశించిన యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ఆర్థిక సాయంతో.. జూ.లాయర్లు వృత్తిలో ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా సమాజ అభివృద్ధి కోసం.. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ పథకం ద్వారా 2023-24 సంవత్సరంలో (ఫిబ్రవరి-జూన్ వరకు) 5 నెలలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఒక్కరికి రూ.5000ల చొప్పున 136 మందికి వైయస్సార్ లా నేస్తం ద్వారా రూ.6,80,000 మంజూరైందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, గవర్నమెంట్ ప్లీడర్ శివశంకర్ రెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు, లబ్ధిదారులైన లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటినుండి సౌమ్యనాథస్వామి బ్రహ్మోత్సవాలు

మొదటిసారి టిటిడి ఆధ్వర్యంలో అంగరంగవైభవంగా

ముత్యాలు, తలంబ్రాలు అందించిన మేడా విజయభాస్కర్‌రెడ్డి

నేటి నుండి వచ్చేనెల 7 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు

జులై 4న సౌందర్యవల్లి సమేత సౌమ్యనాథస్వామి కళ్యాణం

సౌమ్యనాథస్వామి ఆలయం, సౌమ్యనాథస్వామి మూలవిరాట్

నందలూరు, జూన్ 26 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా నందలూరు మండలంలోని అతి పురాతన దేవాలయం చోళుల కాలంనాటి శిల్పకళాలతో వెలసిన శ్రీ సౌమ్యనాథస్వామి ఆలయంలో నేటి నుంచి జులై 7వ తేది వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. నేటి ఉదయం జరిగే ఈ ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని, వారి రాక సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు టిటిడి జెఇఒ నటేష్‌బాబు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధీనంలోకి వచ్చిన తర్వాత మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానంకు చెందిన అన్నిశాఖల ఉద్యోగులు ఇక్కడ పని చేస్తున్నారని ఆయన అన్నారు. స్వామివారి కళ్యాణానికి మేడా కుటుంబం నుండి మండల ఎంపిపి మేడా విజయ భాస్కర్‌రెడ్డి ముత్యాలు, తలంబ్రాల అందించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఈ ఆలయానికి ప్రతిరోజు భక్తుల తాకిడి ఉంటుందని, ఆలయ ప్రధాన ద్వారం నుండి గర్భగుడిలోని మూలవిరాట్ దగ్గరకు వంద గజాలు దూరం ఉంటుందని, ప్రధాన ద్వారం నుండి చేస్తే స్వామివారి దేదీప్యమానంగా వెలుగుతూ దర్శనమిస్తారు. ఈ ఆలయంలో గర్భగుడిచుట్టూ 9 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకుంటే తప్పక నెరవేరుతుందని భక్తుల నమ్మకం. కోరికలు తీరిన భక్తులు 108 ప్రదక్షిణలతో మొక్కు తీర్చుకోవడం ఇక్కడ ఆనవాయితి. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ప్రతిరోజు స్వామిని దర్శించుకుంటారు.

వెలుగుస్కూల్ సేవలు అభినందనీయం

సిబిఐ మాజీ జేడి లక్ష్మినారాయణ

లక్ష్మినారాయణను సన్మానిస్తున్న దృశ్యం

మదనపల్లె, జూన్ 26 ప్రభాతవార్త :

అమ్మచెరువుమిట్ట సమీపంలోని వెలుగు ప్రత్యేక పాఠశాలలో బుద్ధిమాంద్యులకు, వృద్ధులకు అందిస్తున్న సేవలు అమోఘం అంటూ సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మినారాయణ తెలిపారు. సోమవారం ఆయన వెలుగు పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో వృద్ధులకు, బుద్ధిమాంద్యులకు అందుతున్న సేవలు, విద్యాబోధన గురించి అడిగి తెలుసుకొన్నారు. వారిని ప్రేమగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లోని దివ్యాంగులకు విద్యాబుద్ధులు చెప్పడంతో పాటు వృద్ధులకు సేవ చేయడం అభినందనీయమన్నారు. దివ్యాంగులకు పసుపుల వెంకటమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మినారాయణ చేతుల మీదుగా యూనిఫామ్ అందజేశారు. వెలుగు సెక్రటరీ ఉదయ్‌మోహన్‌రెడ్డి లక్ష్మినారాయణను శాలువకప్పి ఘనంగా సత్కరించి మెమోంటోను అందజేశారు. ఈకార్యక్రమంలో వెలుగు కన్వీనర్ బాగ్యలక్ష్మి, ప్రిన్సిపాల్ లీనాకుమారి, జేడి పౌండేషన్ టీమ్ భవాని, పోర్డు లలితమ్మ, కూరపర్తి పద్మారెడ్డి, ప్రకృతివనం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపార లావాదేవీల కారణంగానే శ్రీనివాసులురెడ్డి హత్య

- ఆరుగురు నిందితులు అరెస్ట్ - - హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, 5 సెల్‌ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

- వివరాలు వెల్లడించిన ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, జూన్ 26, ప్రభాతవార్త:

కడప నగరం వన్‌టౌన్ పరిధిలోని సంధ్యా సర్కిల్ వద్ద ఈ నెల 23వ తేదీన జరిగిన చిన్ననాగిరెడ్డి శ్రీనివాసులరెడ్డి హత్య కేసులో ఆరు మంది నిందితులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. వారి వద్ద నుంచి హత్యకు ఉపయోగించిన మారణాయుధాలు, 5 సెల్‌ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. రియల్ ఎస్టేట్ వ్యాపారంలో జరిగిన లావాదేవీల కారణంగానే వీరి మధ్య మనస్పర్థలు పెరిగి ఈ హత్యకు దారితీసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పోలీసు పెన్నార్ కాన్ఫరెన్సు హాలులో సోమవారం విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. వల్లూరు మండలం చిన్ననాగిరెడ్డిపల్లెకు చెందిన శ్రీనివాసులురెడ్డి కడప నగరంలోని మారుతీనగర్‌లో నివాసం ఉండేవాడు. ఇతనికి ఎపెండ్లిమర్రి మండలం కొండూరు గ్రామానికి చెందిన ప్రస్తుతం మారుతీనగర్‌లో నివాసం ఉంటున్న మోపూరి ప్రతాప రెడ్డి, కడప సాయిపేటకు చెందిన ల్యాబ్‌టెక్నీషియన్ శ్రీనివాసులుతో కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండేవారు. అయితే ప్రతాప రెడ్డి, శ్రీనివాసులురెడ్డి ఇరువురు బంధువులు. మృతుడు శ్రీనివాసులురెడ్డి ప్రతాప్‌రెడ్డి హత్య చేయడానికి 2 ప్రధాన కారణాలు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రతాప్‌ను బినామీగా ఏర్పాటు చేసుకొని శ్రీనివాసులురెడ్డి 3 ప్రాపర్టీలను అతని పేర రాసిచ్చాడు. అంతే కాకుండా శ్రీనివాసులురెడ్డి ఏ-1 ప్రతాప్‌రెడ్డి రూ.80లక్షలు, ఏ2- శ్రీనివాసులురెడ్డి రూ.60లక్షలు బాకీ ఉన్నాడు. ఈ లావాదేవీల కారణంగానే శ్రీనివాసులురెడ్డిని హత్య చేయాలని వారు హత్యకు పథకం రూపొందించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైందని ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 23వ తేదీ ఉదయం 8 గంటల ప్రాంతంలో శ్రీనివాసులురెడ్డి హత్యకు ప్లాన్ చేశారన్నారు. ప్రతాప్‌రెడ్డి, 3వ నిందితుడు సురేష్ అలియాస్ ఫ్రాన్సీస్ ముందుగా హత్యా స్థలానికి స్కూటీలో వచ్చి మృతుడు శ్రీనివాసులురెడ్డి వెళ్లే జిమ్ ముందు నిలబడడం జరిగిందన్నారు.

కోనేరు వెంకట సుబ్బయ్య అనే వ్యక్తు మృతుడు శ్రీనివాసులురెడ్డి కింది దిగి రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు స్కూటీ అడ్డు పెట్టగా ప్రతాప్, ఫ్రాన్సీస్‌లు కత్తులతో దాడి చేసి పొడవడం జరిగిందన్నారు. ఈ దాడిలో ఛాతికి, గుండెకు బలమైన గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడని తెలిపారు. అక్కడి నుంచి ఏ-2 శ్రీనివాసులు హత్య జరిగిన స్థలంలోనే ఉండి ఏ-4 హరిబాబుతో స్కూటీలో ప్రతప్, ఫ్రాన్సీస్ పారిపోయారని ఆయుధాలు వారు ధరించిన బురకాలు అక్కడే పడేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ఒక మహిళ కూడా ఉందని కల్లూరు సురేష్ అలియాస్ ఫ్రాన్సీస్‌ను ఓ మహిళ హత్యకు ప్రేరించి ప్రతాప్‌తో హత్య చేయించిందని దీంతో ఆమెను కూడా అరెస్టు చేశామన్నారు. వన్‌టౌన్ సీఐ ఎన్‌వీ నాగరాజు, ఎస్సై మదుసూదన్‌రెడ్డి, సైబర్ క్రైం ఎస్సై మధుమల్లేశ్వర్‌రెడ్డి, ఏఎస్సై పుల్లయ్య, వారి సిబ్బంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వారిలో పెండ్లిమర్రి మండలం మారుతీనగర్‌కు చెందిన ప్రతాప్, సాయిపేటకు చెందిన శ్రీనివాసులు, పాతకడపకు చెందిన ఫ్రాన్సీస్, బరకం హరిబాబు, శంకరాపురం చెందిన కోనేరు వెంకట సుబ్బయ్య, పాతకడపకు చెందిన భాగ్యలను అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. మరికొంత సమాచారాన్ని సేకరిస్తున్నామని ఇంకా ఎవరి పాత్ర ఉంటే అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. ముద్దాయిలను అరెస్టు చేయడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించడం జరిగింది. అలాగే హత్య జరిగిన ప్రదేశంలో కత్తిని పక్కన వేసిన మహిళను అభినందిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

జగనన్న హౌసింగ్ నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలి

కలెక్టర్ విజయ్ రామారాజు

కడప, జూన్ 26, ప్రభాతవార్త :

జిల్లాలో జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్‌లో జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జేసీ జి.గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్, హౌసింగ్ పి.డి. కృష్ణయ్యలతో కలిసి.. జగనన్న హౌసింగ్ కాలన

తైక్వాండో పోటీలు

రాయచోటి, జూన్ 26ప్రభాతవార్త:

ఈనెల 25వ తేదీన రైల్వేకోడూరులో ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియషన్ ఛైర్మెన్, కడప ఉమ్మడి జిల్లా సెక్రటరీ గ్రాండ్ మాస్టర్ నాగూరిబాబు ఆదేశాల మేరకు రైల్వేకోడూరు ఆర్ఎస్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాడెట్, జూనియర్ విభాగాలలో పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో రాయచోటికి చెందిన సింగిర బ్రదర్స్ తైక్వాండో అకాడమీకి చెందిన రెడ్డెయ్య, సాయి కార్తీక్, భాను, రెడ్డి మల్లేష్, ఉజ్వల్ ఐదుగురు బంగారు పథకాలు, మహమ్మద్ రయాన్, గౌతంరెడ్డి, ఆజాన్, జ్ఞానేంద్ర క్రీడాకారులు రజత పథకాలు సాధించినట్లు మాస్టర్ సింగర సాంబశివయ్య తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను అన్నమయ్య జిల్లా ఎస్పీ అభినందించారు. రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనపరచి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు ప్రక్యాతలు సంపాదించిపెట్టారని కొనియాడారు.

మత్తు పదార్థాలు వద్దు-ఆరోగ్యమే ముద్దు : డిఎస్పీ

రాయచోటి, జూన్ 26, ప్రభాతవార్త:

మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే మత్తే మనిషి జీవితాన్ని చిత్తు చేసి సర్వనాశనం చేస్తుందని అందుకు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని అన్నమయ్య జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డిఎస్పి బి వినోద్ కుమార్ హితవు పలికారు. రాయచోటి పట్టణం శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన సదస్సు నిర్వహించారు. సమావేశంలో శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు మానసిక స్థితిపై ప్రభావం చూపడమే కాకుండా శరీరంలోని అన్ని అవయవాలను అస్తవ్యస్తం చేస్తాయి వాటికి బానిసలై ప్రాణాలు కోల్పోతున్న వారెందరో ఉన్నారన్నారు. సమావేశంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు మత్తు వినియోగానికి వ్యతిరేకంగా పెయింటింగ్ డ్రాయింగ్ వంటి కళాత్మక పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపికలను, ప్రశంసా పత్రాలను డి.ఎస్.పి.ఎస్.ఐ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, సబ్ ఇన్స్పెక్టర్ థామస్ కళాశాల ప్రిన్సిపాల్ వి బాలాజీ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు బానిస కాకుండా కష్టపడి చదవాలి : జడ్జి

ఒంటిమిట్ట జూన్26 ప్రభాతవార్త:

యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా కష్ట పడి చదువుకొని లక్ష్యాలను చేరుకోవాలని సిద్దవటం జడ్జి శ్రీనివాస కళ్యాణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని యస్‌బిఆర్ఎస్ జూనియర్ కళాశాలలోఆంటీడ్రగ్ డే సందర్భంగా విద్యార్థులకు సమావేశం నిర్వహించారు.డ్రగ్స్ వలన కలిగే నష్టాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో యస్ఐ మదుసూదన్‌రావు,కళాశాల ప్రిన్సిపల్ జయలక్ష్మి, ఏయస్ఐ శివకుమార్, పోలీస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

స్పందన పట్లా ప్రజలకు పెరిగిన అవగాహన

గోపవరం,జూన్ 26 ప్రభాతవార్త;

స్పందన పట్లా గ్రామీణులకు అవగాహన పెరిగింది.ప్రతి సమస్యనూ స్పందనలో ఆయా శాఖా అధికారిని ప్రశ్నించి పనులు చేయించుకోవడం పరిపాటిగా మారింది.ఈ మేరకు గ్రామాలలో స్పందన కార్యక్రమం జరగడం పట్లా మండల ప్రజలు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే ప్రజలకు అందుబాటులో స్పందనా కార్యక్రమాన్ని కొనసాగించాలని గ్రామీణులు కోరుతున్నారు. గోపవరం సచివాలయంలో సోమవారం స్పందనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాహశీల్దారు దామోదర్‌రెడ్డి,ఎంపిడిఓ హరినారాయణ,ఈఓపిఆర్‌డి షేక్ హసీనాలు పలు అంశాలను ప్రజలకు వివరించారు. ప్రజలనుంచి పలు రకాలైన సమస్యలతో కూడిన వినతిపత్రాలను స్వీకరించారు. మండల హెల్త ఆఫీసర్ శివ రామిరెడ్డి పలు ఆరోగ్య విషయాలను ప్రజలకు వివరించారు.విద్యుత్ శాఖాది కారి చిన్నయ్య, పిఆర్ఏఈ చిట్టిబాబు,కార్యదర్శి విజయకుమార్,ఏపిఎం శివ ప్రసాద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీదేవి, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రోటోకాల్ వివాదంపై టిడిపి నాయకులు ధర్నా

మాజీ ఎమ్మెల్యేతో సహా నాయకులు అరెస్టు

మదనపల్లె, జూన్ 26 ప్రభాతవార్త :

ప్రోటోకాల్ వివాదంపై సోమవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయం ముందు టిడిపి నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా, రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ మండలంలోని చికలబైలు సచివాలయం ప్రారంభోత్సవ శిలాఫలకంలో స్థానిక సర్పంచ్ ప్రభాకర్ పేరు లేకపోవడం శోచనీయంగా ఉందన్నారు. అధికార ప్రజాప్రతినిదులు, అధికారులు ప్రోటోకాల్‌ను ఉల్లంఘించడం ఎంతవరకు సమంజసం అన్నారు. గ్రామానికి సర్పంచే సుప్రీం అని, అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ప్రోటోకాల్‌లో సర్పంచ్ పేరు లేకుండా చేశారన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ధర్నా జరుగుతున్న సంఘటనా స్థలానికి డిఎస్‌పి కేశప్ప పోలీసులతో చేరుకొని ధర్నా, రాస్తారోకోను విరమింపచేసి అరెస్టు చేయడం జరిగింది. కొద్దిసేపు సబ్ కలెక్టరేట్ కార్యాలయం ముందు టిడిపి, పోలీసులకు వాగ్వివాదం జరిగింది. పోలీసులు వారిస్తున్నా టిడిపి నాయకులు ఆర్డీఓ కార్యాలయంలోకి దూసుకు పోయి ఆర్డీఓ ఎంఎస్.మురళికి వనతిపత్రం ఇచ్చారు. అనంతరం వారిని డిఎస్‌పి అరెస్టు చేసి వన్‌టౌన్, ముదివేడు పోలీసుస్టేషన్‌లకు తరలించారు. కార్యక్రమంలో పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, సర్పంచ్ ప్రభాకర్, పఠాన్‌ఖాదర్‌ఖాన్, నాగూర్‌వల్లి, రాటకొండ మధుబాబు, దొరస్వామినాయుడు, రమణ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో అర్హులందరికి పతకాలు

మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి

మదనపల్లె, జూన్ 26 ప్రభాతవార్త :

జగనన్న సురక్ష పథకంతో అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందని మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి తెలిపారు. సోమవారం 11, 12వ వార్డుల్లో స్పందనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వార్డుల్లోనూ ఇంటింటా సర్వే నిర్వహించి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అందజేయడం జరుగుతుందన్నారు. అర్హులుగా ఉండి పథకాలు అందని వారు ధరఖాస్తు చేసుకుంటే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. స్పందనాలో విన్నవించిన అర్జీలను కూడా పరిష్కరించడం జరుగుతుందన్నారు.

మూడు పంచాయతీల్లో జగనన్న సురక్షపై శిక్షణ

రామసముద్రం జూన్ 26, ప్రభాతవార్త

రామసముద్రం మండల కేంద్రంలో కుదురు చీమనపల్లె, మూగవాడి, చోకాండ్లపల్లె పంచాయతీలలో జగనన్న కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందకుమార్ రెడ్డి మాట్లాడుతూ సచివాలయ వాలంటీర్లు సిత్త సుద్ధితో పనిచేయాలని, ప్రజలకు కులాలకు, మతాలు పార్టీలకు సంబంధం లేకుండా అందరికీ అందు బాటులో వుండి అన్ని ఫథకాలు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భాస్కర్ గౌడ్, సిగల్ విండో అధ్యక్షుడు కేశవరెడ్డి,వైస్ యంపి పి రమణారెడ్డి, రాధారెడ్డి, నంద, గెవన్న, క్రిష్ణారెడ్డి, కన్వీనర్ బాబు కన్వీనర్ బాలాజీ అదికారులు,' సచివాలయ సిబ్బంది, వాలం టీర్లు, పంచాయతీ సెక్రటరీ లు ప్రజలు పాల్గొన్నారు.

30న విద్యుత్ సబ్‌స్టేషన్‌ల వద్ద ధర్నా

సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు

మదనపల్లె, జూన్ 26 ప్రభాతవార్త :

పెంచిన విద్యుత్ చార్జీలను నిరసిస్తూ ఈనెల 30న విద్యుత్ సబ్‌స్టేషన్‌ల వద్ద ధర్నాను నిర్వహించనున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్.నరసింహులు తెలిపారు. సోమవారం ఎస్టీయూ టివిరెడ్డిభవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసంక్షేమ ప్రభుత్వమని చెప్పి అదికారం చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ళల్లో ప్రజలపై అనేక భారాలు మోపారన్నారు. విద్యుత్ చార్జీలను పెంచి సామాన్యప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నారన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు క్రిష్ణప్ప మాట్లాడుతూ పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమా, కార్పోరేట్ల ప్రభుత్వామా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, నాయకులు సలీంబాషా, మాదవ పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

మదనపల్లె, జూన్ 26 ప్రభాతవార్త :

మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని చైర్‌పర్సన్ మనూజారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు అందరూ హాజరు కావాలన్నరు. కౌన్సిల్ సమావేశంలో ప్రజాసమస్యలు చర్చించి అభివృద్ధి పనులకు అజెండాలో పేర్కొన్న వాటిని ఆమోదించడం జరుగుతుందన్నారు.

కొడుకుపై తండ్రి కత్తితోదాడి

మదనపల్లెక్రైం, జూన్ 26 ప్రభాతవార్త :

కొడుకుపై కత్తితో తండ్రి దాడికి పాల్పడిన సంఘటన మదనపల్లెలో వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. బసినికొండలో నివాసం ఉన్న రాము,గంగాదేవి భార్యభర్తలు గత 15ఏళ్ళ క్రితం వీరు గొడవలు పడి విడిపోయారుర. వీరికి బాలు(21) అనే బాలుడు కలడు. స్థానిక గొల్లపల్లెలో అవ్వ తాతలను చూసేందుకు బాలు వెళ్ళాడు. అక్కడే ఉన్న తండ్రి రాము కత్తితో దాడి చేసి బాలును గాయపరిచాడు. తీవ్రంగా గాయపడిన బాలును మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. తల్లి గంగాదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మదనపల్లెలో దంపతులు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, జూన్ 26 ప్రభాతవార్త:

కుటుంబ కలహాలతో దంపతులు నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం మదనపల్లెలో చోటు చేసుకొంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. పట్టణంలోని ఇందిరానగర్‌లో నివాసం ఉన్న దంపతులు మహబూబ్‌బాషా, యాస్మిన్ కుటుంబ సమస్యలపై ఘర్షణపడ్డారు. అనంతరం ఇద్దరూ నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన కుటుంసభ్యులు వారిని జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేస్తున్నారు. ఇద్దరూ అపస్మారక స్థితిలో ఉండడంతో మెరుగైన వైద్యం కోసం ఇద్దరిని తిరుపతికి రెఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువ న్యాయనాదులు లా నేస్తం సద్వినియోగం చేసుకోండి

కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి, జూన్ 26 ప్రభాతవార్త :

జూనియర్ న్యాయవాదులను ప్రోత్సహిస్తూ వృత్తిలో స్థిరపడేలా ప్రభుత్వం 'వైస్సార్ లా నేస్తం' ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వైస్సార్ లా నేస్తం ద్వారా రాష్ట్రంలోని అర్హులైన 2,677 మంది జూనియర్ న్యాయవాదులకు నెలకు 5వేలు చొప్పున ఫిబ్రవరి 2023 నుంచి జూన్ 2023 వరకు రూ.25 వేలు చొప్పున న్యాయవాదుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నగదు జమ చేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, డిఆర్ డిఏ పిడి సత్యనారాయణ, గ్రామ, వార్డు సచివాలయ జిల్లా కోఆర్డినేటర్ మనోహర్‌రాజు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద రాష్ట్రంలో అర్హులైన 2,677 మంది జూనియర్ న్యాయవాదులకు ఆర్థిక సహాయం ప్రభు త్వం విడుదల చేసింది అన్నారు. వృత్తిపరంగా యువ న్యాయవాదుల ఇబ్బందులను గుర్తించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలో భాగంగా వైస్సార్ లా నేస్తం పథకాన్ని ప్రవేశపెట్టారని, అర్హులైన యువ న్యాయవాదులకు మూడేళ్ల పాటు నెలకు ఐదు వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారన్నారు. రూ.100 కోట్ల కార్పస్ ఫండ్‌తో అడ్వకేట్స్ వెల్ఫేర్ ట్రస్ట్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని యువ న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన సదస్సు

పీలేరు, జూన్ 26ప్రభాతవార్తః

కలికిరి మండలం మర్రికుంటపల్లె గ్రామ సచివాలయం నందు సోమవారం జరిగిన జగనన్న సురక్ష అవగాహన సదస్సు కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు మద్దిరాళ్ల మల్లికార్జున పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు ఎంతవరకు ఉపయోగపడుతున్నాయో ఇంకా మిగిలిపోయిన సంక్షేమ పథకాలకు అర్హులైన వారిని గుర్తించి సకాలంలో అందేటట్లు చేసి కార్య క్రమమే జగనన్న సురక్ష కార్యక్రమం ఈనెల 24వ నుంచి జూలై30వ తేదీ వరకు జరుగుతన్న ఈకార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారి జాకీర్, పంచా యతీ కార్యదర్శి గాయిత్రీ, వైసీపీ సీనియర్ నాయకుడు మద్దిరాళ్ల మల్లికార్జున వీరం రెడ్డి రామిరెడ్డి, వలంటీర్ల బందం పాల్గొన్నారు.

ప్రపంచ మాదక ద్రవ్యాల దుర్వినియోగం

మాదక ద్రవ్యాల అక్రమ రవాణా వ్యతిరేక దినం

పీలేరు, జూన్ 26 ప్రభాతవార్తః

కోర్ స్వచ్ఛంద సంస్థ పీలేరు సీఐ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం ఆటో డ్రైవర్లు పోలీసు సిబ్బందితో పోలీసు స్టేషన్ నుంచి పాతబస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ ప్రజలు ముందుగా కళంకము, వివక్షను ఆపండి నివారణను బలోపేతం చేయండి అనే నినాదాలతో 2023 మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మాదక ద్రవ్యాలు ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేస్తుంది. మాదక ద్రవ్యాలు ఉపయోగించే చాలా మంది వ్యక్తులు సమాజంలో ఒక కళంకాన్ని వివక్షతను ఎదుర్కొంటున్నారు. ఇది వారి శారీరక, మానసిక ఆరోగ్యానికి మరింత హాని కలిగిస్తుంది. దీని ప్రాముఖ్యత ను గుర్తించడం ద్వారా ప్రపంచాన్ని మాదక ద్రవ్యాల వ్యసనం నుంచి విముక్తి పొంది సమాజం వైపు అడుగులు వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోర్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు మేనేజరు సుమలత మాట్లాడుతూ మాదక ద్రవ్యా లకు అటవాటు పడి క్షణికావేశంలో మత్తులో చేసే తప్పిదాలకు ఎయిడ్స్, హెచ్ఐవి లాంటి ప్రాణాంతకమైన జబ్బుల బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. రిస్క్ ఏరియాలను గుర్తించి అవగాహన కార్యక్రమాలను జరుపుతున్నామన్నారు. కార్యక్రమంలో సీఐ, ఎస్సై, పోలీసు సిబ్బంది, పాల్గొన్నారు.

మామిడి గుజ్జు పరిశ్రమ ఏర్పాటుచేయాలి

పీలేరు, జూన్ 26 ప్రభాతవార్తః

జిల్లాలో విస్తారంగా సాగవుతున్న మామిడి పంటకు ప్రోత్సాహకంగా తక్షణమే మామిడి గుజ్జు పరిశ్రమ ఏర్పాటుకు చొరవ చూపాలని జిల్లా వ్యవ సాయ సలహామండలి అధ్యక్షులు సుకుమార్‌రెడ్డి, సభ్యులు బోదేషావలి రాష్ట్ర వ్యవసాయా శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు. విజయవాడలో సోమవారం జరిగిన రాష్ట్ర స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో వారు పాల్గొన్నారు. సమావేశం అనంతరం వారిద్దరూ అన్నమయ్య జిల్లా వ్యవసాయ ఉద్యాన, అటవీ, పశుసంవర్ధకశాఖల్లో నెలకొన్న సమస్యలపై మంత్రికి వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ప్రస్తుతం 1.30లక్షల ఎకరాల్లో మామిడి పంట సాగవుతున్నది, అనుబంధ పరిశ్రమలు లేకపోవడం వల్ల మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మామిడి తరువాత జిల్లాలో బొప్పాయి, అరటి, దానిమ్మ, టమోటా పంటలు అధికంగా సాగవుతున్నాయని వాటిలో కూడా గుజ్జు పరిశ్రమలు ఏర్పాటుకు కషి చేయాలన్నారు. ఉద్యాన రైతులకు సహాయకారిగా ఉండేందుకు జిల్లాలో నూతనంగా 10 ఏపీఓలు ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. చిరుధాన్యాలలో కూడా విలువ అధారిత ఉత్పత్తుల ప్రోత్సాహంపై దష్టిసారించాలన్నారు. ప్రతి ఆర్‌బీకే పరిధిలో జిప్సమ్, సింగిల్ సూపర్ పాస్ఫేట్, నీటిలో కరిగే ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. అన్నమయ్య జిల్లాలో ప్రస్తుతం అచేతనంగా ఉన్న 11 ఏపీడీఎంపీ రైతు ఉత్పత్తిదారుల సంఘాలను వ్యవసాయశాఖ ద్వారా దత్తత తీసుకుని వాటిని అభివద్ధి చేయాలన్నారు. మంత్రిని కలిసిన అనంతరం తమ వినతిపత్రాన్ని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు అందజేశారు. తాము అందించిన వినతిపత్రాన్ని మంత్రి, కమిషనర్ పూర్తిగా చదివి దానిలోని అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేసి త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సుకుమార్‌రెడ్డి, బోదేషావలిలు తెలిపారు.

స్థల ఆక్రమణపై తహశీల్దారుకు ఫిర్యాదు

పీలేరు, జూన్ 26 ప్రభాతవార్తః

పీలేరు మండలం ఎర్రగుంటపల్లె ఎంపీటీసీ సభ్యులు తమ స్థలాన్ని ఆక్రమించుకున్నాడని బాధితుడు శివ సాయి సోమవారం మాలమహానాడు ఐక్య వేదిక నాయకులు సహకారంతో సోమవారం తహశీల్దారు దనుంజయ కు ఫిర్యాదు చేశారు. ఇదే పంచాయతీ పరిధిలోని సర్వే నెంబరు 562-2 లెటర్ 209వ ఖాతాలోని 50 సెంట్లు పుంజ భూమి తమ తాతయ్య చీకటిపల్లె లక్ష్మయ్య(లేట్) పేరుతో ఉందని ప్రస్తుతం మా తాతయ్యతో పాటు మా నాన్న చీకటిపల్లె శంకరయ్య అనారోగ్యం కారణంగా మతి చెందారు. ఇదే అదునుగా భావించి ఎంపీటీసీ సభ్యులు ఆక్రమించుకుని ఇంటిని నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సీలు అయినందున తమ కు అడిగే ధైర్యం లేదని అధికారులు తమ భూమి రికార్డులు ప్రకారం కొలతలు వేసి న్యాయం చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. యూనియన్ నాయకులు నారాయణ,మల్లేపల్లె రామ చంద్ర, రమణ పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు యువకులు బానిసలు కావద్దు

ముద్దనూరు, జూన్ 26 ప్రభాతవార్తః

మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు యువకులు బానిసలు కాకూడదని ముద్దనూరు సీఐ నరేష్ బాబు, స్పెషల్ ఇన్వేసిమెంట్ బ్యూరో సీఐ చెన్నారెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ముద్దనూరు లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ యువకులు మాతక ద్రవ్యాలు, తాగుడుకు బానిసైతే వారి భవిష్యత్తు నాశనం అవుతుంది అని, జీవితంలో నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని, ఈ విషయమే యువత మేల్కొని, మాదకద్రవ్యాల వినియోగం ద్వారా జరిగే నష్టాలను తెలుసుకొని, వాటికి బానిసలు కాకూడదని వివరించారు. విద్యార్థులుగా విద్యను అభ్యసించే సమయంలో వ్యసనాలకు అలవాటు పడకుండా మేల్కొని గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పాఠశాల, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు పద్మనాభ రెడ్డి తోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బద్వేల్ లీడ్ క్యాప్ భూములు ఆక్రమించే వారిపై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వినతి

బద్వేలు అర్బన్, జూన్ 26, ప్రభాతవార్త

బద్వేల్ చర్మకారుల స్థలం ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లెదర్ ఇండస్ట్రిస్ డెవెలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ అర్. అర్ కృష్ణమూర్తి అన్నారు. సోమవారం బద్వేల్ స్థానిక ఎన్జీవో హోమ్ లో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ కమలమ్మ కాలనీలో మాదిగలకు కేటాయించిన చర్మకారుల సొసైటీ సర్వే నెంబర్ 1580/బి లో య 3. 64సెంట్లు భూమిని కొందరు ఆ స్థలమును అన్యాకాంత మైనా ఆయన పరిశీలించి ఆర్డీవో ఆకుల వెంకట రమణ దృష్టికి తీసుకపోవడం జరిగింది. సదరు భూమిని లీడ్ క్యాపు సంస్థకు చెందినట్లు చెయ్యాలని ఉద్దేశంతో సదరు భూమిని అయన పరిశీలించడం జరిగింది, ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ మాదిగల కోసం అక్కడ లెదర్ పరిశ్రమ రావటానికి, చర్మకారుల కులవృత్తి కై కృషి చేస్తానని అన్నారు. అన్యాక్రాంతం అయిన భూములను ఎవరు ఆక్రమించినా వారిపై కట్టిన చర్యలు తీసుకుంటామని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగు నూరు రాజశేఖర్ మాజీ లీడ్ క్యాప్ డైరెక్టర్, గొడుగు నూరు. ప్రతాప్ వైస్సార్సీపీ నాయకులు కే, ఓబయ్య,మేక. ప్రవీణ్, లీడ్ క్యాపు ట్రైనర్, కే, బాలయ్య, సి.ఓబయ్య, ఓబయ్య సుధాకర్. శ్రీను, పుల్లయ్య,మల్లికార్జున, ప్రసాద్,.సంఘ సేవకులు పిడతల రవికుమార్ యం.పిచ్చయ్య, సీనియర్ సంఘ సేవకులు, యన్,ప్రసాద్ శిఖామణి, బాల గురవయ్య, శ్రీను, ఓబయ్య పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ కలెక్టరేట్‌కు వాటర్ కూలర్ వితరణ

రాయచోటి, జూన్ 26 ప్రభాతవార్త :

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సామాజిక భాధ్యతతో కలెక్టరేట్ కార్యాలయ సముదాయానికి 4 వాటర్ కూలర్ లను వితరణ చేయడం సంతోషదాయకమని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్లో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ సామాజిక భాధ్యతలో భాగంగా జిల్లా కలెక్టర్ సమక్షంలో కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో సామాన్య ప్రజలకు, సందర్శకులకు సేఫ్ వాటర్ డిస్పెన్సర్లను విరాళంగా అందజేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ సామాజిక బాధ్యతతో వాటర్ కూలర్ వితరణగా అందించడం పట్ల బ్యాంకును కలెక్టర్ అభినందించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో బ్యాంక్ సేవలు, లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు వ్యవసాయ, సుక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు రుణాలు, స్వయం సహాయక బృందాలకు రుణాలు సత్వరమే అందిస్తున్నందుకు బ్యాంక్ సేవలను కలెక్టర్ కొనియాడారు. అలాగే కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు, ఉద్యోగులకు సౌకర్యవంతంగా ఉండేలా వాటర్ కూలర్ ను వితరణగా అందచేసినట్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ బి.భాస్కర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ బి.భాస్కర్, యూనియన్ బ్యాంక్ రాయచోటి శాఖాధిపతులు వీరేశ, ప్రసాద్, భాను ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీమాంక్ ఆసుపత్రికి మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎస్ఈబీ సీఐ లలితాదేవి

మైదుకూరు, జూన్ 26, ప్రభాతవార్త:

విద్యార్థులు అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్.ఈ.బి సిఐ లలితాదేవి అన్నారు. సోమవారం మైదుకూరు శ్రీ బాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్బి.సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ డ్రగ్సు రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా, డ్రగ్స్ రహిత సమాజం కొరకు సంక్షేమానికి సంకేతంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎటువంటి అసాంఘిక కార్యక్రమా లకు పాలు పడకూడదని మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలకు అలవాటు పడినవారు తమ జీవితాలను చేతులారా నాశనం చేసుకుంటున్నారని ఎన్నో కుటుంబాలు వీటి బారిన పడి ఇబ్బందులు పడిన సంఘటనలు మన చుట్టూ నిత్యం చూస్తున్నామని అన్నారు. విద్యార్థి దశలో మంచి అలవాట్లకు ఆకర్షితులు కావాలని తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల జాడలో నడవాలని సూచించారు. డ్రగ్స్ వల్ల వచ్చే దుష్ఫలితాలు నిద్రలేమి, తీవ్ర ఆందోళన, విపరీత ధోరణి ,మానసిక క్రుంగు బాటు, కళ్ళు తిరగడం, మత్తుగా ఉండటం, వణుకు, తల నొప్పి, ఆకలి లేకపోవడం, శారీరక, మానసిక స్థితిలో ఆకస్మిక మార్పులు, గందర గోళం, కంటి సమస్యలు, ఒంటరితనం, బరువు తగ్గడం, అధిక రక్త పోటు, గుండె వేగంలో హెచ్చుతగ్గులు, కోపం, చిరాకు, కొత్త స్నేహాలు, అతి స్తాహం, డ్రగ్స్ కొరకు తపించడం, నేర ప్రవృత్తి, ఆకస్మిక మరణం వంటివి సంభవిస్తాయని తెలపారు. ప్రస్తుతం సమాజంలో మత్తు పదార్థాల వినియోగం అధికమై చాప కింద నీరు లాగా వినియోగిస్తున్నారని వీటి వాడకాన్ని ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం మనందరిపై ఉందని అన్నారు. మత్తు పదార్థాల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే ఈ పరిసర ప్రాంతాలలో విద్యాసంస్థ లలో డ్రగ్సు వినియోగించే వారి గురించి 14500 ఫిర్యాదు చేసి తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన చట్ట రీత్య శిక్షకు అర్హులవుతారని తెలపారు. కార్యక్రమంలో పోలీస్ బృందం కళాశాల విద్యార్థులు అధ్యాపకులు ఎక్సైజ్ ఎస్సై వరుణ్‌కుమార్, ఎస్సై రమణయ్య పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు ఎలక్ట్రీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు

ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 26, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు ఎలక్ట్రీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్య వర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అసోసియేషన్ నూతన అధ్యక్షుడు దస్తగిరి తెలిపారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా దస్తగిరి, ప్రధాన కార్యదర్శిగా మదన గోపాల్, కోశాధికారిగా వెంకట నారాయణ, ఉపాధ్యక్షులుగా మహ బూబ్ బాష, సహాయ కార్యదర్శిగా యేసోబు, సహాయ కోశాధికారిగా చిట్టి బాబు, కమిటీ ఆర్గనైజర్ గా మహేష్, మరో 20 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నామని వివరించారు. 3 సంవత్సరములు పాటు కమిటీ కొనసాగు తుందని తెలిపారు.

విద్యార్థులు లక్ష్యం కోసం చదవాలి

ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 26, ప్రభాతవార్త

విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం లక్ష్యం కోసం చదవాలని ఎంఈవో శోభారాణి, విశ్రాంత పండితుడు ఏసీ దస్తగిరి పేర్కొన్నారు. సోమవారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ నందు పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు పాఠశాల రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు యం. జాన్ సుబ్బయ్య రూ.30 వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. అనంతరం ఆయన వైఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాశీ ప్రసాదరెడ్డి, ఏసీ దస్తగిరిలను దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మూలే రామ మునిరెడ్డికి సత్కారం

ప్రొద్దుటూరు అర్బన్ జూన్ 26, ప్రభాతవార్త

డాక్టర్ విద్వాన్ మూలే రామ మునిరెడ్డి ని మన సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. సోమవారం అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో మన సంస్కృతి సంస్థ ఆధ్వర్యంలో 108 భక్తి గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మార్గ నిర్దేశనం చేసినందుకు మూలేను సన్మానించారు. శివాలయం ఛైర్మన్ రఘు రామిరెడ్డి, మన సంస్కృతి సంస్థ గౌరవా ధ్యక్షుడు గంగిరెడ్డి పాల్గొన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ రూము బాడుగల కోసం వేలం

మైదుకూరు జూన్ 26, ప్రభాతవార్త

మైదుకూరు టౌన్ పరిధిలోని జిల్లా పరిషత్ వారి షాపింగ్ కాంప్లెక్స్ నందు గల 3రూములు బాడుగకు ఇచ్చుటకు వేలం నిర్వహిస్తున్నట్లు మైదుకూరు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సుధాకర్ రెడ్డి తెలిపారు. గతంలో నిర్వహించిన వేలం అగ్రిమెంట్ గడువు ముగియడంతో ఈ నెల 28వ తేది ఉదయం 10గంటలకు మైదుకూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ముఖ్య కార్యనిర్వాహణ అధికారి కడప జిల్లా ప్రజా పరిషత్ కార్యా లయం వారి ఆధ్వర్యంలో వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొను వారు మొదటగా 5వేల రూపాయలు దరావత్తు రుసుము చెల్లించి వేలంలో పాల్గొనవలెనని తెలిపారు.వేలం పొందిన వారు అడ్వాన్స్ గా నాలుగు కంతుల వంతున 2 లక్షల రూపాయలు పూచికత్తు చెల్లించి విధంగా అగ్రిమెంట్ చేసుకొనవలెనని తెలిపారు.పూర్తి వివరాములకు పని దినములలో మైదుకూరు ఎంపీడీఓ కార్యాలయం నందు సంప్రదించవలసినదిగా కోరారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

– స్పందన (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, జూన్ 26, ప్రభాతవార్త:

జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారు లను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్ స్పందనకార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.

మరణించిన రాములమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 26ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ మండలంలో రామయపల్లె దళిత వాడకు చెందిన కారు జయరాములు భార్య రాములమ్మ ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న పోరుమామిళ్ళ మండల తెలుగు యువత అధ్య క్షుడు సీత బాలాజీ మేము సైతం అంటూ ముందుకు వచ్చి వారి కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందించారు. అధైర్య పడవద్దని మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని వారు భరోసా కలి ్పంచారు. ఈ కార్యక్రమంలో మాజీ శ్రీశైలం బోర్డు మెంబర్ సీత వెంకట సుబ్బయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు తోట బ్రహ్మయ్య, ప్రభాకర్, వార్డు మెంబర్ రవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై గ్రామ సభలో చర్చా వేదిక

తంబళ్లపల్లె, జూన్ 26, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీ గ్రామ సభ చర్చా వేదికలో భాగంగా సోమవారం కన్నెమడుగులో గ్రామ సభ జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి త్యాగరాజు ఆధ్వర్యంలో కన్నెమడుగు సచివాలయ పరిధిలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక సర్వే బృందం చేసిన సర్వే వివరాలను గ్రామ సభకు తెలిపారు. చేసిన పనులను ఒక్కొక్కటిగా వాటి పని తీరు, కూలీలకు గిట్టుబాటు ధర, ఇతర సమస్యలపై డీఆర్పీ చదివి వినిపించారు. ఉపాధి పనుల ద్వారా మేము లబ్ధి పొందామని కూలీలు చెప్పడం హర్షనీయం. ఈ సందర్భంగా త్యాగరాజు మాట్లాడుతూ గ్రామ సభలు పూర్తయిన వెంటనే మండల స్థాయిలో ఓపెన్ ఫోరం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ హరినాథ్, సర్పంచ్ శ్యామలమ్మ, ఎంపీటీసీ మహేష్, టెక్నికల్ అసిస్టెంట్ శేఖరమ్మ, కార్యదర్శి జ్ఞానశేఖర్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష విజయవంతం చేయండి

వైసిపి కన్వీనర్ జనార్ధన్‌రెడ్డి

రామాపురం, జూన్ 26, ప్రభాతవార్త:

జగనన్న సురక్షను విజయవంతం చేయాలని వైసిపి మండల కన్వీనర్ జనార్దన్ రెడ్డి అన్నారు. మండలంలోని వైసీపీ పార్టీ కార్యా లయంలో సోమ వారం ప్రజా ప్రతినిధులకు సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో జగనన్న సురక్ష ద్వారా చేయ వలసిన పలు అంశాలపై మండల వైసీపీ పార్టీ నాయకులతో చర్చించి సమా వేశం ఏర్పాటు చేశారు ఒకటో తేదీని నుంచి జరగబోయే జగనన్న సురక్ష అంశంపై మండలంలోని వైసీపీ పార్టీ నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపు ఇచ్చారు గడప గడపకి మన ప్రభుత్వం పూర్తి అయిన గ్రామ పంచాయితీలలో మంజూరు అయిన 20 లక్షల నిధులు ద్వారా తొందరగా పనులు పూర్తి చేయాలనీ తెలియపరిచారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి జడ్పిటిసి వెంకటరమణ ఇంచార్జ్ తాసిల్దార్ అరవింద కిషోర్ ఎంపీడీవో హైదర్ వలీ నల్ల గుట్టపల్లి గ్రామ సర్పంచ్ అయోధ్యపురం నాగభూషణ్ రెడ్డి సొసైటీ అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆది నారాయణ రెడ్డి వైసిపి రాష్ట్ర యువజన విభాగ జనరల్ సెక్రెటరీ వెంకట సుబ్బారెడ్డి వైసీపీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

మా భూమిని మాకు స్వాధీనం చేయాలి

– బాధితులు గునిశెట్టి హరిప్రసాద్, వంటేరు శ్రీనివాసరావు వేడుకోలు

కడప వైద్యవిభాగం, జూన్ 26, ప్రభాతవార్త:

భూ కబ్జాదారుల చెర నుంచి మా భూమిని స్వాధీనం చేయాలని బాధితులు గునిశెట్టి హరిప్రసాద్, వంటేరు శ్రీనివాసరావు అధికారులను సోమ వారం విలేకరుల సమావేశంలో వేడుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతకొమ్మదిన్నె మండలం, మామిళ్లపల్లె పొలంలో సర్వే నెంబర్ 39లో జి.సుబ్బుడు అలియాస్ గునిశెట్టి సుబ్బరాయుడు, వంటేరు చెన్నప్పతో పాటు పుష్పగిరి గంగిరెడ్డి, బాలిరెడ్డి, కొమ్మ గంగయ్య, అరుణాచలమయ్యకు కలిపి 13 ఎకరాల 72 సెంట్లు ఒక్కొక్కరికి 5 ఎకరాల 25 సెంట్లు చొప్పున 1929లో బ్రిటీష్ పాలనలో మద్రాస్ ప్రెసిడెన్సీ రైతులు అయిన మా పెద్దలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ భూమికి సంబంధించి రికార్డు రైట్ హోల్డర్ రిజిస్టర్ ఆఫీసులో 1940 లో మా అబ్బ నమోదు చేశారన్నారు. సి.కె.దిన్నె తహసీల్దార్‌గా ఉన్న మహేశ్వర్‌రెడ్డి మా భూములపై ఎటువంటి విచారణ జరపకుండా రికార్డులు పరిశీలించకుండా మా అనుభవంలో ఉన్న భూమికి 1బి నమూనా ఇవ్వకుండా కొందరు స్థానిక రాజకీయ నాయకులతో లాలూచీ పడి ప్రభుత్వ భూమిగా నమోదు చేశారన్నారు. మా అనుభవంలో ఉన్న భూమికి పట్టాదారు పాసు పుస్తకం వంశపారంపర్యంగా ఇవ్వాల్సి ఉండగా ఇవ్వలేదన్నారు. ఇదే అదునుగా కబ్జాదారులు, రౌడీలు, స్థానిక రాజకీయ నాయకులు రైల్వే ఉద్యోగులు మా భూమిని ఆక్రమిం చారన్నారు. ఇదేమని ప్రశ్నిస్తే మాపై దాడులకు పాల్పడడంతో పాటు భయాం దోళనలకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ కబ్జాదారుల తప్పుడు మార్గంలో అనుబవంధ పత్రాలు సృష్టించి రెండు, మూడు సెంట్లుగా వారికి ఇష్టం వచ్చిన విధంగా ఇల్లుకట్టుకోవడం, వాళ్ల భూమిగా చెప్పుకుంటూ అమ్మ చూపడం చేస్తున్నారని తక్షణం వాటిని విచారించి సంబంధిత అధికారులు తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులకు ఎంటీఎస్ అమలు చేయాలి

– సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్

కడప వైద్యవిభాగం, జూన్ 26, ప్రభాతవార్త:

సీఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు నేషనల్ మిషన్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరిని రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు. జేఏసీ ప్రతినిధులతో చర్చించి ఇచ్చిన జీవో నంబరు 60 ప్రకారం వేతనాలు, 2022, నవంబరు నుంచి అరియర్స్ వెంటనే చెల్లిం చాలని తెలిపారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులకు ఒకే కేటర్, ఒకే జీతం అమలు చేయాలని కోరారు. హెచ్ఆర్ పాలసీ, హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని పేర్కొన్నారు. ఒప్పంద బదిలీలకు అవకాశం కల్పించాలని చెప్పారు. సమస్యలు పరిష్కరించకుంటే దశల వారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరిం చారు. వైద్య, ఆరోగ్య అదనపు అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్య క్రమంలో సీఐటీయూ నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, ఉద్యోగులు షరీఫ్, సుహా సిని, ఉమాదేవి, షబనాజ్మి, లక్ష్మీదేవి, రీతురాణి, సల్మా, సుప్రజ, బేబీ రాణి, వైలెట్, అమ్ములమ్మ, సుమత్,సృజన,జీవనజ్యోతి,రమాదేవి పాల్గొన్నారు.

హరితరాయబారులు, క్లాప్‌మిత్రలకు వేతనాలు చెల్లించాలి

వేంపల్లె, జూన్ 26, ప్రభాతవార్త :

స్వచ్ఛభారత్‌లోని హరిత రాయ బారులు, జగనన్న క్లాప్ మిత్రలకు పెండింగ్ లో ఉన్న 15నెలల జీతాలను చెల్లించాలని స్వచ్ఛభారత్ కార్మికుల యూని యన్ ఏఐటీయూసీ గౌరవాధ్య క్షుడు కె.సి.బాదుల్లా అన్నారు. వేంపల్లె లోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో రోడ్లు ఊడ్చి, చెత్తను తరలించి, మురుగునీటి కాలువలు శుభ్రం చేసి స్వచ్ఛ భారత్ మిషన్‌లని జగనన్న క్లాప్ మిత్రలకు వేతనాలు చెల్లింకపోవడం దారుణం అన్నారు. కమీషన్లకు కక్కుర్తి పడి అవసరం లేని పంచాయతీలకు కూడా స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఆటోలు, ట్రాక్టర్లు సఫరా చేసి నిధులు దుర్వినియోగం చేశారన్నారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.రామాం జనేయులు, స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మయ్య, రెడ్డెయ్య, నాయకులు ప్రతాప్, గంగయ్య, పాల్గొన్నారు.

జిల్లాలో మరో చిటీ వ్యాపారి పరారు

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 26ప్రభాతవార్త:

కలసపాడు మండలంలో ప్రజల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని రిటైర్డ్ హెడ్మాస్టర్ ప్రభాకర్‌రావు పరారయ్యాడు. చిటీలు, అప్పుల రూపంలో ప్రజల నుంచి రూ.4 కోట్లు మేర డబ్బు తీసుకున్నాడు. ప్రభాకర్‌రావు పరారీతో బాధితులు లబోదిబోమంటున్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీలు నిర్వహించే స్పందన కార్యక్రమంలో ప్రభాకర్‌రావుపై బాధితులు ఫిర్యాదు చేశారు. ప్రభాకర్ రావు ఆస్తులను జప్తు చేసి తమ డబ్బులు ఇప్పించాలంటూ బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

– ఎస్ఐ ఎస్.కె.రహీముల్లా

కలికిరి, జూన్ 26, ప్రభాతవార్త:

బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో ముస్లిం సోదరులు జరుపు కోవాలని ఎస్సై ఎస్.కె.రహీముల్లా ముస్లిం మత పెద్దలకు సూచించారు. సోమవారం పోలీసు స్టేషన్ ఆవరణలో మండలంలో ఉన్న మసీదుల మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముస్లిం మత పెద్దలతో పాటు హిందూ క్రైస్తవ మత పెద్దలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈనెల 29వ తేదీన బక్రీద్ పండగ రావడంతో ఈద్గాల వద్ద తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తానన్నారు. ముస్లిం సోదరులు కూడా తమ పిల్లలు ద్విచక్ర వాహనాల్లో అతి వేగంగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్సై ఎస్.కె.రహీముల్లాను ఏఎస్సై మధుసూదనాచారిని ముస్లిం మత పెద్దలు హిందూ, క్రైస్తవ మత పెద్దలు దుశ్శాలువాలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ రాధాకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

హౌసింగ్ బిల్లు కోసం ఏడాదిగా ఎదురుచూపు

కలికిరి, జూన్ 26, ప్రభాతవార్త:

కలికిరి పంచాయతీకి చెందిన లబ్ధిదారులైన ప్రవళ్లిక హౌసింగ్ బిల్లు కోసం ఏడాదిగా ఎదురు చూస్తోంది. ప్రభుత్వం ప్రవళ్లికకు జగనన్న కాలనీలో ఇళ్లు మంజూరు చేయడం జరిగింది. ఆమె పునాదులు కూడా పూర్తి చేసింది. కానీ బిల్లు కోసం అధికారులకు మొరపెట్టుకుంటున్నా ఫలితం దక్కలేదు. బిల్లు కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లు నిర్మాణాలు వేగవంతం చేయాలని, నిర్మాణాలు పూర్తయిన వారికి వెంటనే బిల్లులు చెల్లించాలని ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ లబ్ధిదారులైన ప్రవళ్లికకు బిల్లు అందకపోవడంపై అధికారుల పనితీరుపై విమర్శలు వినిపిస్తున్నాయి. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి హౌసింగ్ లబ్ధిదారురాలైన ప్రవళ్లిక బిల్లు మంజూ రయ్యేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన నారాయణస్వామి

రామసముద్రం జూన్ 26, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం నందు సోమవారం ఎంపిడిఓగా నారాయణ స్వామి బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో అనంతపురం విధులు నిర్వహిస్తు వుండేవారు. ప్రస్తుతం రామసముద్రం మండలంకు బదిలీపై వచ్చారు. ఆయన మాట్లా డుతూ రైతులకు, ప్రజలకు ఎళ్ళ వేళలా అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని ఆయన తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సమావేశం జరపడంలో నిర్లక్ష్యం

రామసముద్రం జూన్ 26, ప్రభాతవార్త

రామసముద్రం మండల తహశీల్దార్ దైవరాజన్ మండలంలో ప్రతీ నెలా జరపవలసిన ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశం జరపనందుకు ప్రజా సమస్యలను పరిష్కరించలేదని నిర్లక్ష్యం చేస్తున్నారని ఎమ్ యస్పి రాష్ట్ర నాయకులు నరేంద్రబాబు మాదిగ నిలదీయడం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్ర బాబు మాదిగ మాట్లాడుతూ మండల రెవెన్యూ సిబ్బంది వారు స్పందన కార్యక్రమంలో దళితులు ఇచ్చిన పిర్యాదులను అర్జీదా రుల సమక్షం లో పరిష్కరించకుండా వారికి తెలియజేయకుండా రెవెన్యూ సిబ్బంది వారే తప్పుడు రిపోర్టలను తయారు చేసిపై అధికారులకు పంపించడం, సమస్యలపై వచ్చిన వారిని లోనికి రానీయకుండా మళ్ళీ రాండి అని పంపి వేయడం, భూ సమస్యలను స్మశాన వాటికల సమస్యలను పరిష్కరించకుండా పోవడం చేస్తుండంతో వాటిని వెంటనే పరిష్కరించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా తాశీల్దార్ దైవ రాజన్ మాట్లాడుతూ వాటిని పరిష్కరిస్తామని తెలియ జేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాజేష్, ఉపాధ్యక్షుడు గంగాధర్, ఎంఎస్పి మండల అధ్యక్షుడు ఉపాధ్యాయులు కొండప్ప, గౌరవ అధ్యక్షులు అయ్యప్ప, వాసు, ప్రధాన కార్యదర్శి సుధాకర్, విహెచ్పియస్ అధ్యక్షుడు విశ్వనాథ్, మల్లికార్జున, రాజేష్, సికె. రవి, నరసింహులు, జగదీశ్, అశోక్, ఎలకపల్లి మమ్మి, నారాయణ గంగాధర, నారాయణ, రామసముద్రం శేఖర్ పాల్గొన్నారు.

అక్రమ ఫీజుల దోపిడీని అరికట్టాలి..

కడప ఎడ్యుకేషన్, జూన్ 26, ప్రభాతవార్త:

కార్పొరేట్ నారాయణ, శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసు కోవాలని రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్‌వైఎఫ్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్ఐవో కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగేంద్రబాబు మాట్లాడుతూ జేఈఈ, నీట్ పేరుతో విద్యార్థుల నుంచి లక్షలాది రూపాయలు దోపిడీకి గురి చేస్తున్న కార్పొరేట్ జూని యర్ కళాశాలలు నారాయణ, శ్రీచైతన్యలు ఫీజుల దోపిడీని ప్రభుత్వం నియంత్రించాలని వారు ఇంటర్ విద్యను శాసిస్తున్నారన్నారు. లక్షలాది రూపాయల ఫీజుల దోపిడీ చేస్తున్నా అక్రమంగా అడ్మిషన్లు నిర్వహించినా ప్రభుత్వం అనుమతి లేకుండా నిబంధనలు, ప్రమాణాలు పాటించకుండా హాస్టళ్లు కాలేజీలు నిర్వహిస్తున్నా ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తోందని విమర్శించారు. తక్షణమే కార్పొరేట్ జూనియర్ కాలేజీలపై సమగ్ర దర్యాప్తు జరిపించి, నిబంధనలు పాటించకుండా సరైన ల్యాబ్ సౌకర్యం లేకుండా కొనసాగుతున్న కార్పొరేట్ కళాశాలలపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ఐవో రమణ రాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ నగర నాయకులు కిరణ్, ఆదిత్య, అరుణ్, సునీల్, మురళీ, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

గోవధ నిషేధించాలి..

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 26, ప్రభాతవార్త:

హిందువుల పరమ పవిత్రంగా, తల్లిగా కొలిచే దైవం. ముక్కోటి దేవతలు కొలువుండే ఏకైక జీవి గోమాత. అటువంటి గోమాతను భారతదేశం లౌకిక విధానానికి అనుగుణంగా హిందువుల మనోభావాలనూ, ఆచార, సంప్రదాయాలను గౌరవించాలన్న సమాఖ్య స్ఫూర్తితో ఏపీ తెలంగాణ గోవిధ నిషేధం పశు సంరక్షణ చట్టం ప్రకారం గోహత్యపై నిషేధం ఎక్కడ పడితే అక్కడ పశువులను వధిం చడం, మాంసాన్ని విక్రయించడం నేరం అన్న చట్టం ఉన్నా కూడా పండగ పేరుతో యథేచ్ఛగా అనధికారికంగా రహదారులపై అత్యధిక హిందూ ప్రజలు నివసించే స్థలాల్లో గోవధ చేస్తున్నారని ఆర్ఎస్ఎస్ స్వయం సేవక్ సంఘ నాయకులు చీతిరాల నాగార్జున, ఏబీవీపీ నాయకులు విజయ్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నజీర్‌కు వినతిపత్రం అందజేసి గోవధను నిషేధించాలని కోరారు.

33వ ఆరాధన మహోత్సవాల్లో ప్రత్యేక పూజలు

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 26, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండలం ఉప్పరపల్లె లో వెలసిన శ్రీ సద్గురు సమర్థ నారాయణ స్వామి ఆశ్రమంలో సోమవారం 33వ ఆరాధనోత్సవాలలో భాగంగా శ్రీ ప్రతాపమారుతీ స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ వార శత రుద్రా భిషేకం, రుద్రస్వాహాకారం, చందన అలంకారం, ముక్తే శ్వర స్వామి వారికి భక్తాదులచే రుద్రాభిషేకం, చండీ హో మం ఇంకనూ ఇతర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 5మందికి గాయాలు

రామాపురం జూన్ 26, ప్రభాతవార్త

కర్నూలు - చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం బండపల్లి పంచాయతీ పోత్తూకురుపల్లి క్రాస్ రోడ్డు సమీపంలో ఆదివారం అర్ధ రాత్రి 12గంటల సమయంలో ఏపీ 04 BT 8114 నెంబర్ గల స్కూటర్లో రెడ్డయ్య భార్యతో కలిసి ఇంటికి వెళ్తుండగా వెనుక వైపునుంచి గుర్తు తెలియ

భవిత కేంద్రం అభివృద్ధికి పాటుపడాలి

వేంపల్లె, జూన్ 26, ప్రభాతవార్త :

వేంపల్లెలోని భవిత కేంద్రం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు అందించి పాటుపడాలని ఎంఈవో వీరారెడ్డి అన్నారు. సోమవారం పెద్దిరెడ్డి గంగిరెడ్డి జ్ఞాపకార్థం స్వర్ణకుమారి, పెద్దిరెడ్డి శ్రీరామరెడ్డిలు రూ.12వేలు విలువైన ప్రింటర్‌ను వారి కుమార్తె భవిత, కుమారుడు పురుషోత్తంరెడ్డిల చేతుల మీదుగా కేంద్రానికి అందించారు. అలాగే హరీష్ ఎలక్ట్రికల్స్ వారు రూ.5 వేలు విలువగల వాటర్ ట్యాంక్‌ను అందించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ దాతల సహకారంతో ఎంతో అభినందనీయమన్నారు. దాతలు ముందుకు వచ్చి తమ దాతృత్వం చాటుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐఈఆర్టీ సుజాత, ఫిజియోథెరఫిస్టు ఆనంద్, సుజాత, స్టాలిన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వినియోగం వల్ల అనర్థాలే ఎక్కువ

పులివెందుల రూరల్, జూన్ 26, ప్రభాతవార్త :

మాదకద్రవ్యాలను ఉపయోగించడం వల్ల అనర్థాలే ఎక్కువ ఉన్నాయని పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ అన్నారు. పులివెందులలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాలను ఉపయోగించడం వల్ల సమాజం చిన్నచూపు చూస్తుందన్నారు. అలాగే తల్లిదండ్రులకు చెడ్డపేరు వస్తుందన్నారు. అంతేకాకుండా అనారోగ్యం బారిన పడి చాలా ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. యువత వాటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు మద్దిలేటి, రామాంజనేయులు, ఎస్సైలు హుసేన్, సత్యనారాయణ, ప్రిన్సిపల్ లీలాధర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధ

పోరుమామిళ్ళ రూరల్, జూన్ 26ప్రభాతవార్త:

గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ సుధ, పంచాయతీ అడ్వైజర్ నాగార్జున, ఆదిత్యనాథ్‌రెడ్డి జడ్పీటిసి, ఎంపిపి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల కన్వీనర్, మండల నాయకులు పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకోవడం జరిగింది. కార్యక్రమంలో మండల స్థాయి సచివాలయ స్థాయి అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు పట్టుదలతో అన్నిరంగాల్లో రాణించాలి

వేంపల్లె, జూన్ 26, ప్రభాతవార్త :

విద్యార్థులు పట్టుదల కలిగి అన్నిరంగాల్లో రాణించాలని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి అన్నారు. జగనన్న ఆణిముత్యాలులో భాగంగా వేంపల్లె తలిశెట్టి సుబ్రహ్మణ్యం బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజశేఖర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. పదో తరగతిలో 571 మార్కులు సాధించిన శివగణేష్, సుబ్రహ్మణ్యంలకు జగనన్న ఆణిముత్యాలు కింద రూ.3వేలు నగదు, ప్రశంసాపత్రం, గోల్డ్‌మెడల్ అందించారు. అలాగే రెండో బహుమతి కింద రూ.2వేలు నగదు, ప్రశంసాపత్రం, సిల్వర్‌మెడల్ ప్రదానం చేశారు. అలాగే మూడో బహుమతి కింద రూ.1000 నగదు, ప్రశంసాపత్రం, బ్రాంజ్‌మెడల్ అందించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యకోసం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అన్ని వసతులతో కూడిన భవనాలలో విద్యను అభ్యసించేలా చేసిందన్నారు. అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, వసతిదీవెన లాంటి వివిధ రకాలైన కార్యక్రమాలు ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు చదువే పెద్దఆస్తిగా భావించి వారందరికీ చదువు అనే ఆస్తి అందివ్వాలన్న లక్ష్యంతో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందని, వాటిని విద్యార్థులు చక్కగా ఉపయోగించుకుని బాగా చదివి ప్రయోజకాలు కావాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు.

అక్రమ కట్టడాలను తొలగించండి

పుల్లంపేట, జూన్ 26 ప్రభాతవార్త

పుల్లంపేట మండల కేంద్రంలో చిట్వేలి రోడ్డులో రోడ్డు నిర్మాణానికి ఆటంకంగా ఉన్న అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు ఉత్తర్వులు జారీ చేశాలని పుల్లంపేట గ్రామ పంచాయతికి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు 20 మంది పుల్లంపేట తహశిల్దారుకు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ పేరుతో రాసిన ఈ అర్జీని తహశిల్దారు ద్వారా కలెక్టర్‌కు పంపాలని వారు అందులో కోరారు. అయితే సోమవారం మధ్యాహ్నం నుంచి రాయచోటికి వెళ్లి స్వయంగా కలెక్టర్‌ను కలిసి ఈ అర్జీ ఇవ్వటం జరుగుతుందని వారిలో పలువురు పేర్కొన్నారు. బ్రిటీష్ కాలం నాటి తాలుకా కేంద్రమైన పుల్లంపేట దాదాపు 75 సంవత్సరాల నుంచి ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా ఉందని, అయితే 2005లో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ చిట్వేలి రోడ్డు ఇరుకుగా ఉన్నందున వెడల్పు చేయడానికి అనుమతులు మంజూరు చేశారని, అప్పట్లో అధికారుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధి నిలిచిపోయిందని వారు ఆ అర్జీలో పేర్కొన్నారు. ప్రస్తుతం పెరిగిన జనాభా, వాహనాల సంఖ్య అధికం కావడంతో ఎంపిపి బాబుల్‌రెడ్డి, ఎంపి, ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకెళ్లి 10 మీటర్లు సిసి రోడ్లు వేయుటకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేయించారన్నారు. అయితే రోడ్లు భవనాలశాఖ పనులు ప్రారంభించడానికి వెళ్లగా సర్వేనంబరు 292లో బహుళ అంతస్తు భవనాలు ఉన్నాయని ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు అక్రమ కట్టడాల యజమానులతో రెండు పర్యాయాలు నోటీసులు జారీ చేయడం, 274, 276 సర్వేనంబర్లపై ఆక్రమణదారులు స్టే తెచ్చుకుని అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. మండల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తక్షణమే అక్రమ నిర్మాణాలను కూల్చివేయుటకు ఉత్తర్వులు జారీ చేసి మండల ప్రజల చిరకాల కోరిక అయిన చిట్వేలి రోడ్డు నిర్మాణానికి సహకరించాలని వారు అందులో కోరారు. లేనిపక్షంలో మండల ప్రజలందరితో కలుపుకుని ప్రధాన రహదారులపై ధర్నా, రాస్తారోకోలతో పాటు నిరాహార దీక్షలు చేపట్టగలమని ఆ వినతిపత్రంలో వివరించారు. తరువాత అందరూ కలిసి పుల్లంపేట తహశిల్దారు కుమార్‌కు అర్జీని అందజేశారు. ఈ విషయంలో తహశిల్దారు మాట్లాడుతూ స్టే తెచ్చుకున్నమాట వాస్తవమేనని అయితే స్టే తెచ్చుకున్న నంబరుకు భవనాలు ఉన్న నెంబరుకు సంబంధం లేదని అయినా కోర్టు స్టే ఇవ్వడంతో కోర్టు ఉత్తర్వులను గమనించామని, వచ్చే వాయిదాలో ఉన్న విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లి స్టే తొలగించేటట్లు కృషి చేస్తున్నామని, ఎటువంటి పరిస్థితుల్లోను స్టే ఉన్న వాటిని మినహాయించి మిగిలినవన్ని 2 రోజుల్లో అక్రమ కట్టడాలను తొలగిస్తామని పుల్లంపేట సర్పంచ్ శ్రీనివాసులరెడ్డికి హామీ ఇచ్చారు.

వైభవంగా వీరభద్రస్వామి పల్లకి సేవ

రాయచోటి టౌన్, జూన్ 26ప్రభాతవార్త:

రాయచోటి పట్టణం శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానంలో సోమవారం పల్లకి సేవ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామి అమ్మవారి పల్లకి ఉత్సవంలో కన్నడ భక్తులతో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు. అనంతరం అర్చక స్వాములు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పూజలో శంకరయ్య స్వామి, కృష్ణయ్య స్వామి, చంద్రశేఖర్‌స్వామి, శశిధర్ స్వామి, చంద్రశేఖర్‌స్వామి, ఆలయ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డి, పాలకమండలి సభ్యులు నాగభూషణం, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేశాఖపై ఆగ్రహం వ్యక్తం చేసిన తహశిల్దారు

సర్వే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తా

పుల్లంపేట, జూన్ 26 ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలో సర్వేశాఖ తనకు సహకరించడంలేదని, ప్రతి విషయంలోను అలసత్వం వహిస్తున్నదని మండల సర్వేయర్ సచివాలయంలో కొందరు సర్వేయర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చెప్పిన పని ఏది కూడా సకాలంలో చేయకపోవడంపై ఆయన వారిని నిలదీశారు. సోమవారం జరిగిన సమావేశంలో అగ్రభాగం సర్వేశాఖపైనే ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ సమావేశాన్ని నిర్వహించారు. సచివాలయాల వారిగా సర్వే వివరాలను అడుగుతూ ప్రతి విషయాన్ని ఆయన క్షుణ్ణంగా అడిగి తెలుసుకుంటూ ఎందుకు ఈ విధంగా నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ ప్రశ్నించారు. మీరు చేసే తప్పులకు తహశిల్దారు ఉన్నతాధికారుల దగ్గర మాట పడాల్సి వస్తుందనే విషయం మీకు తెలియదా అంటూ ఒకింత ఆగ్రహానికి లోనయ్యారు. టి.కమ్మపల్లె పంచాయతి కృష్ణంపల్లె గ్రామంలో స్మశానానికి సంబంధించిన విషయంలో సర్వే చేయాల్సిందిగా సచివాలయ సర్వేయర్‌ను ఆదేశించి 20 రోజులైనా ఇంతవరకు ఆ విషయంలో ముందుకు పోలేకపోవడంపై ఆయన కొంత అసహనం వ్యక్తం చేస్తూ వారం రోజుల్లోపుల ఈ సమస్యలని న్నింటికి పరిష్కారం లేకుంటే సర్వే ఉన్నతాధికారులకు రిపోర్టు చేయాల్సి వస్తుందని కూడా హెచ్చరించారు. ఈ మేరకు మండల సర్వేయర్‌కు ఆయన వారం లోపుల ఈ పనులని న్ని పూర్తి చేయకుంటే ఎందుకు చర్యలు తీసుకోకూడదో అంటూ నోటీసులు తయారు చేయాల్సిందిగా అక్కడే ఉన్న టైపిస్టును ఆదేశించి వెంటనే తయారు చేయాలని కోరారు. మొత్తం మీద విఆర్ఒలు, సర్వేయర్లతో నిర్వహించిన ఈ సమావేశంలో తహశిల్దారు మండలంలోని సమస్యలపై ఏకరవు పెట్టారు. స్పందన అర్జీలపై ఆయన వెంటనే పరిష్కరించాలని, ఏవైనా మీకు అధికమించిన సమస్య అయితే మా దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒలు, సర్వేయర్‌లు, సచివాలయ సర్వేయర్‌లు, ఆర్ఐ, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో ప్రమాదంపై విచారణకు డిమాండ్

ఆర్‌డిఒను కలిసి టిఎన్ఎస్ఎఫ్ నేతలు డిమాండ్

రాజంపేట అర్బన్, జూన్ 26 ప్రభాతవార్త

పెనగలూరు కస్తూర్బా పాఠశాలలో అగ్ని ప్రమాదంపై విచారణ జరిపించి బాధ్యులైన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని టిఎన్ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు పోలి శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్పందన కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఆర్‌డిఒ భాస్కర్‌ను కలిసి టిఎన్ఎస్ఎఫ్ నేతలు ఫిర్యాదు చేశారు. ఏళ్లతరబడి అక్కడే కొందరు ఉద్యోగులు పనిచేస్తూ అరాచకాలు సాగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఇద్దరు ఉద్యోగుల వ్యవహారశైలి అనుమానాస్పదంగా ఉందని ఫిర్యాదు చేశారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్‌డిఒను కలిసినవారిలో టిఎన్ఎస్ఎఫ్ నేతలు జి.శ్రీనివాసులు, వంశీకృష్ణ, గణేష్ పాల్గొన్నారు.

మాలల సామాజికవర్గం విజయవాడకు తరలింపు

పంతగాని నరసింహప్రసాద్

రైల్వేకోడూరు రూరల్, జూన్ 26 ప్రభాతవార్త

ఈనెల 27న విజయవాడలోని టిడిపి అధిష్టానం పిలుపు మేరకు మాలల ఆత్మీయ సమావేశానికి రైల్వేకోడూరు నియోజకవర్గం నుండి దాదాపు 2 వేల మందిని తరలిస్తున్నట్లు రైల్వేకోడూరు తెలుగుదేశంపార్టీ నాయకులు పంతగాని నరసింహప్రసాద్ తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన నియోజకవర్గానికి సంబంధించిన 4బస్సుల్లో మాలల సామాజికవర్గాన్ని తరలిం చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాల సామాజి కవర్గం మద్దతుగా ఉందని, అదేకోవలో తెలుగుదేశంపార్టీకి మాలలు కూడా ఎంతో మద్దతుగా ఉన్నారని తెలియజేసేందుకు రైల్వేకోడూరు నియోజకవర్గం నుండి భారీఎత్తున మాలలను విజయవాడలో జరగనున్న ప్రత్యేక కార్యక్రమానికి దాదాపు 2వేల మందికి పైగా తరలిస్తున్నట్లు పంతగాని నరసింహప్రసాద్ తెలిపారు. మరోమారు ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును గెలిపించుకునేందుకు రాబోయే ఎన్నికల్లో మాలలు తెలుగుదేశానికి మద్దతుగా ఉండేందుకు ప్రణాళికను ఏర్పాటు చేశారని, ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశంపార్టీ అధ్య క్షులు అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరగనుందని, మాల సామాజిక వర్గానికి చెందిన ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు తనవంతు కృషిగా నియోజ కవర్గంలోని మాలలను విజయవాడకు తరలించనున్నట్లు పంతగాని పేర్కొన్నారు.

రమేష్‌కుమార్‌రెడ్డిని సన్మానించిన కార్పెంటర్ల సంఘం

రాయచోటి, జూన్ 26ప్రభాతవార్త:

రాయచోటి పట్టణం కార్పెంటర్ల సంఘం సభ్యులు సోమవారం రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్‌కుమార్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి కార్పెంటర్లకు తాను అన్ని వేళల అందుబాటులో ఉంటానని, తనవంతు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పెంటర్ల సంఘం సభ్యులు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బోనమల ఖాదర్‌వల్లి, రూరల్ అధ్యక్షులు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, మైనార్టీ నాయకులు అతావుల్లా, షేక్ జిలాన్ బాబ్జి, రసూల్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మహిళా డిగ్రీ కళాశాలకు కుర్చీలు వితరణ

రాయచోటి, జూన్ 26ప్రభాతవార్త:

రాయచోటి పట్టం మహిళా డిగ్రీ కళాశాలకు కీర్తిశేషులు కె. వాసుదేవరెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన కుమారుడు శంకర్‌రెడ్డి ఆర్థిక సహాయంతో లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో కుర్చీలు సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హైదర్ అలీకి అందజేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్ దాతల సహకారంతో పలు ఉపయోగ కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు చేయడం పట్ల ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు శివారెడ్డి, హరీష చంద్ర, రామ్మోహన్, లక్ష్మారెడ్డి, వినోద్‌కుమార్ నాయక్, నరసింహ, చెంద్రాయుడు, రామ్మోహన్‌రెడ్డి,సిబ్బంది

వేగవంతంగా సుందరీకరణ పనులు

ఎమ్మెల్యే కొరమట్లు శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, జూన్ 26 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలో అతివేగంగా ప్రధాన రహదారి వద్ద నూతనంగా ఏర్పాటు చేయనున్న సుందరీకరణ పనులను వేగవంతంగా పూర్తి చేస్తున్నామని ఎమ్మెల్యే కొరమట్ల శ్రీనివాసులు తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన పట్టణంలో డివైడర్ల మధ్య నూతనంగా ఏర్పాటు చేస్తున్న సుందరీకరణ పనులను పరిశీలించి పలు సూచనలు అందజేశారు. ముఖ్యంగా పట్టణంలో ఎపిఎండిసి ద్వారా మంజూరైన నిధులతో అద్భుతంగా సుందరీకరణ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా చూరులను ఆకట్టుకునేవిధంగా పూలమొక్కలు ఏర్పాటు చేసి సుందరీకరణ పనులను అద్భుతంగా రూపొందించాలని అన్నారు. వీలైనంత తొందరగా ఈ పనులను పూర్తి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జాషువా, తహశిల్దారు రామ్మోహన్, కాంట్రాక్టర్ పందేటి జనార్దన్‌రాజు, పంచాయతిరాజ్ డిఇ బాలనరసింహులు, రాజగోపాల్, పంచాయతికి చెందిన ప్రముఖులు వైఎస్ కరిముల్లా, రవూఫ్, కొప్పల శంకరయ్య, మహేశ్వర్‌రెడ్డి, సలీం, భుజంగేశ్వరదేవాలయ ఛైర్మన్ పోకల సుబ్బరాయుడు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

మురుగునీటిని మ్యాన్‌హోల్‌లోకి వెళ్లేలా కనెక్షన్లు ఇచ్చుకోవాలి

పులివెందుల రూరల్, జూన్ 26, ప్రభాతవార్త :

ఇళ్ల నుండి మరుగునీరు మ్యాన్‌హోల్‌లోకి వెళ్లేలా కనెక్షన్లు ఇచ్చుకోవాలని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి సూచించారు. పులివెందులలోని గోపివిహార్‌వీధి, నగరిగుట్ట ప్రాంతాలలో సోమవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా రెండు నెలల క్రితం చెప్పినప్పటికీ ఇంకా ఎందుకు కనెక్షన్లు ఇచ్చుకోలేదని స్థానికులను ప్రశ్నించారు. రెండురోజుల్లోగా కనెక్షన్లు ఇచ్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు నరసింహారెడ్డి, టీపీవో అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు వాడటం హానికరం

న్యాయమూర్తి కె.లత

నందలూరు, జూన్ 26 ప్రభాతవార్త

నందలూరు మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్, జూనియర్ న్యాయవాది కె.లత సోమవారం కోర్టు ఆవరణంలో 'ఇంటర్నేషనల్ డే అగైనెస్ట్ డ్రగ్స్ అబ్యూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్'కి సంబంధించి న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ భవిష్యత్తులకు ముఖ్యమైన పునాది పిల్లలు కనుక వారి యవ్వనదశలో ఎటువంటి మాదకద్రవ్యాలకు ఆకర్షితులకు కాకుండా ఉండాలంటే తల్లిదండ్రుల పాత్ర, టీచర్ల పాత్ర, గవర్నమెంట్ పాత్ర ఏమిటనేది తెలియజేశారు. మాదకద్రవ్యాలను సరఫరా చేసేవారు యువకులు టార్గెట్ చేస్తారని ఈ సరఫరా ఒక చైన్‌లాగా జరుగుతుందని తెలియజేశారు. యుక్తవయస్సులో ఉన్నవారి పక్కన ఉన్నవారు ఒత్తిడి చేయడం వల్ల వారు డ్రగ్స్‌కు ఆకర్షితులైతే ఆ డ్రగ్స్‌ను సేవించాలనే కోరికతో ఒక్కసారిగా వాడడం వల్ల తర్వాత ఆ కోరికలు అదుపు చేసుకోలేకపోవడం వల్ల అలా వారు బానిసలవుతారని తర్వాత దానిని ఆపలేకపోతుంటారని తెలియజేశారు. ప్రతిఒక్క విద్యార్థికి అవేర్‌నెస్ కల్పించాలని, డ్రగ్స్ వాడడం వల్ల జరిగే పరిణామాలు వారికి తెలియజేయాలని కోరారు. ఈ అవగాహన సదస్సులో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కోర్టు నుంచి నాగిరెడ్డిపల్లె వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి.నరసింహులు, టి.లక్ష్మీనారాయణ, హెచ్.ఆనంద్‌కుమార్, ఎస్.మహ్మద్‌అలీ, షమివుల్లాఖాన్, జి.సుబ్బరామయ్య, పోలీసులు, సిబ్బంది, కోర్టు సిబ్బంది, పిఎల్‌విలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జగనన్న సురక్ష

– వైస్ ఎంపిపి యదుభూషణ్‌రెడ్డి, జేసిఎన్ కన్వీనర్ ఖాదర్‌మొహిద్దీన్

గాలివీడు, జూన్ 26, ప్రభాతవార్త:

ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారనిని, 11 రకాల ధృవపత్రాలను ఇంటింటికీ వెళ్లి అందిస్తారని వైస్ ఎంపీపీ యదుభూషణ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం మండల జేసిఎన్ కన్వీనర్ ఖాదర్ మోహిద్దీన్ (ఎస్ కే) తో కలిసి ఎస్ కే ఫంక్షన్ హాల్లో సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు, వలంటీర్లు, సచివాలయం సిబ్బంది తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ 99.5 శాతం సంక్షేమ ఫలాలు అందించారని, నూటికి నూరు శాతం లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందించాలన్నదే జగన్ ఉద్దేశమన్నారు. ప్రజలను జల్లెడ పట్టి వారి సమస్యలను గుర్తించి సిబ్బంది పరిష్కరిస్తారన్నారు.సిబ్బంది, వలంటీర్లు,గ్రామ కన్వీనర్లు, గృహాసారథులు తో కుటుంబాలను కలసి సమస్యలను గుర్తిస్తారని, జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వందకు వంద శాతం విజయవంతం చేయాలని సీఎం ,ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిలు ఆదేశించారన్నారు. మండల జేసిఎన్ కన్వీనర్ ఖాదర్ మోహిద్దీన్ (ఎస్ కే) మాట్లాడుతూ పార్టీ శ్రేణులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో రేషన్, పెన్షన్, ఇళ్ల పట్టాలు, తదితర కార్డులు కావాలంటే ముప్పుతిప్పలు పడాల్సి వచ్చేదన్నారు. అనంతరం ఎఫ్ ఓ ఏ మండల స్థాయి అధికారి దివాకర్ నాయక్ గాలివీడు గ్రామ సచివాలయాల కన్వీనర్లు,గృహసారదులు, వలంటీర్లుకు జగనన్న సురక్ష కార్యక్రమంలో ఏ విదంగా పాల్గొనాలి అనే విషియాలపై కూలంకషంగా వివరించారు. యాప్ లో సర్వే వివరాలు నమోదు, ఫోటో లు అప్ లోడ్ వంటి విషియాలపై తర్ఫీదు ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసులు రెడ్డి,ఈఓపిఆర్డీ శేఖర్ నాయక్,పంచాయతీ సెక్రెటరీ సురేష్ కుమార్, వైసీపీ మండల మైనార్టీ యువ నాయకులు నిజాముద్దీన్(ఎస్ కే),మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసులు, స్థానిక వైసీపీ నాయకులు,గాలివీడు గ్రామ సచివాలయ సెక్రెటరీ లు రాధికా రెడ్డి,శివా నాయక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి కోసం తెలుగుదేశంను గెలిపించుకుందాం

రాజుపాళెం, జూన్ 26, ప్రభాతవార్త.

ప్రస్తుత పరిస్థితులలో రాష్ట్రాభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం పార్టి అధికారంలోకి రావాలి చంద్రబాబు పాలనతోనే సాధ్యం అవుతుందని ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొండలదిన్నె గ్రామంలో భవిష్యత్‌కు గ్యారెంటి కార్యక్రమంను తెలుగుదేశం పార్టి నిర్వహించినది.ఈకార్యక్రమంలో పాల్గొన్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఒక్కసారని తెలుగువారిని నమ్మించి మోసగించిన జగన్‌పాలనలో అంతా అరాచకమే,ఆ పార్టి నాయకుల దొపిడిలతో విసుగుచెందిన ప్రజలు మార్పు కోరుతున్నారని రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టి ఘనవిజం సాధించుతుందని దాంతో సుదీర్ఘపరిపాలనాఅనుభజ్ఞులు చంద్రబాబు పాలనతో రాష్ట్రాబివృద్ధి పరుగులు తీస్తుందని తెలిపారు.టిడిపి మొనిపెస్టోన కరపత్రాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు అందిస్తూ పేదలకు జరిగే మేలు వివరిస్తూ కార్యమ్రం నిర్వహించారు. కార్యక్రమంలో షరీఫ్, చెమికెల శ్రీనివాసులరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, బాలసుబ్బన్న, తాటిశ్రీను, విశ్వనాధరెడ్డి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

శ్వేత అంబులెన్స్ ఏవి సుబ్బయ్య సేవలు అభినందనీయం

సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రికి బాడీ ఫ్రీజర్ వితరణ

– అభినందించిన ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

బద్వేల్ అర్బన్, జూన్ 26, ప్రభాతవార్త :

శ్వేత అంబులెన్స్ నిర్వాహకులు ఏవి సుబ్బయ్య యాదవ్ కరోనా మహమ్మారి నుండి ప్రజలకు సేవ చేయడంలో వారి సేవలు అభినందనీయమని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, అడా చైర్మన్ సింగసాని గురు మోహన్ మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి వైస్ చైర్మన్ రాచపూడి సాయి కృష్ణ, ఆర్యవైశ్య వర్తక సంగం అధ్యక్షులు కే,వీ సుబ్బారావు, సీమన్ ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ రాంప్రసాద్ అన్నారు సోమవారం శ్వేతా అంబులెన్స్ యజమాని ఏ,వి సుబ్బయ్య యాదవ్ సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రికి ఎమ్మెల్సీ గోవిందరెడ్డ చేతుల మీదుగా హాస్పిటల్ కు బాడీ ఫ్రీజర్ ను వితరణ చేశారు, అనంతరం ఎమ్మెల్సీ డీ,సీ గోవిందరెడ్డి మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి అడా చైర్మన్ సింగసాని గురు మోహన్ మాట్లాడుతూ శ్వేతా అంబులెన్స్ నిర్వాహకులు ఏ,వి సుబ్బయ్య యాదవ్ తన మానవత్వాన్ని చాటుకొని అనేక రకాల ప్రమాదాలలో మృతి చెందిన వారి పంచనామా కోసం హాస్పిటల్ కు వచ్చే వారి పంచనామా కోసం ఉచితంగా బాడీ ఫ్రీజర్ హాస్పిటల్లోనే అందుబాటులో ఉండే విధంగా వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగ సుబ్బారెడ్డి శివాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మడకల రఘురాంరెడ్డి అన